# తొలి అక్షరం

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: సాయి కృష్ణ, సంపుటి : 01 సంచిక - 225 పేజీలు - 6 ఆదివారం 07 జూలై 2024



**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు ప్రాధాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కేకే...

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై06:** తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె. కేశవరావు నియమితులయ్యారు. కేబినెట్ హెూదాతో పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా ఆయన్ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇటీవల కేకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో కెకెను సలహాదారుగా రేవంత్ ప్రభుత్వం నియమించింది.





# తెలుగు రాష్ట్రాల్లో నవశకం

● ఉమ్మడి అజెండా దిశగా అడుగులు ● దీర్ఘకాలిక సమస్యలపై సుహృద్భావ చర్చలు ● విభజన అంశాలపై కీలక దశ ● పరస్పర సమన్వయంతో ముందుకు సాగుదాం అంటూ పిలుపు ● ఆస్తుల పంపకం, ఉద్యోగుల విభజన, కంపెనీల వ్యవహారాలు ● నాది జలాల వంటి సున్నితమైన అంశాలపై లోతుగా చర్చ ● పరస్పరం అభినందించుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● పెద్ద ఎత్తున పాల్గొన్న రెండు రాష్ట్రాల మంత్రులు, అధికార గణం ● మరోసారి జరగనున్న చర్చ

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై06:**

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీ శనివారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. విభజన చట్టంలోని వివాదాల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాభవన్ వేదికగా రేవంత్ రెడ్డి, చంద్రబాబునాయుడు సమావేశమయ్యారు. ఈ భేటీలో సుమారు పది అంశాలు చర్చించడం జరిగింది. తొమ్మిది, పదో షెడ్యూల్ లోని సంస్థల పంపిణీ సహా విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల విభజన వంటి చిక్కుముళ్లపై సమాలోచనలు జరిపారు.విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా, హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ వేదికగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. రాష్ట్ర విభజన సమయం నుంచి రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలు, అపరిష్కృతంగా ఉన్న అంశాలపై భేటీలో చర్చ కొనసాగింది. ముందుగా జూబ్లీ హిల్స్ నుంచి ప్రజాభవన్‌కు చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రజాభవన్‌లోకి చేరుకున్న చంద్రబాబును శాలువతో సత్కరించిన రేవంత్‌రెడ్డి, కాళోజీ నారాయణరావు రాసిన 'నా గొడవ' పుస్తకాన్ని బహుకరించారు. అనంతరం విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది.తెలుగు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగేందుకు, ఉమ్మడిగా అభివృద్ధి సాధించేందుకు ఈ ఇద్దరు ముఖ్యనేతల మీటింగ్?కు వేదికైంది. ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలంగాణతో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు.

### ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రత్యేకంగా భేటీ

ఈ సమావేశంలో తెలంగాణ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్?బాబు తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రహదారులు భవనాలశాఖ మంత్రి జనార్దన్‌రెడ్డి, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్? పాల్గొన్నారు. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూశ్ కుమార్‌తో పాటు రెండు రాష్ట్రాల ప్రభుత్వ సీఎస్‌లు, నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పలువురు హాజర య్యారు. విభజన వివాదాలపై అధికారుల మధ్య సుమారు 30 సమావేశాలు జరిగితే, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రత్యేకంగా భేటీ కావడం మాత్రం ఇదే తొలిసారి. విభజన చట్టం 9, పదో షెడ్యూళ్లలోని సంస్థలు, ఆస్తులపైనే ముఖ్యమంత్రులు ప్రధానంగా చర్చించారు.

### ఎజెండాలోని అంశాలివే

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ జరిగి దశాబ్ద కాలం గడిచింది. నాటి నుంచి కీలకాంశాలు ఎన్నో పెండింగ్‌లో ఉండిపోయాయి. అధికారుల స్థాయిలో కొన్నిసార్లు చర్చలు జరిగినా చాలా విషయాలు కొలిక్కి రాకుండా అలానే పెండింగ్?లో ఉన్నాయి. సీఎంల భేటీ సందర్భంగా ఉమ్మడిగా ఎజెండా అంశాలను ఖరారు చేశారు. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, షెడ్యూలు10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు, విభజన చట్టంలో పేర్కొనని కంపెనీల ఆస్తుల పంపకాలు, ఏపీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు, విద్యుత్తు బిల్లుల బకాయిలు వంటి అంశాలపై చర్చించారు. విదేశీ రుణ సాయంతో ఉమ్మడి రాష్ట్రంలో 15 ప్రాజెక్టులు నిర్మించారు. వాటి అప్పుల పంపకాల వివరాలపై కూడా సుదీర్ఘంగా చర్చ జరిగింది.

## సీఎం కేజ్రీవాల్ బెయిల్ నిలిపివేత..

● సీజేఐకు 150 మంది న్యాయవాదుల లేఖ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై06:** లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు మంజూరు చేసిన బెయిల్ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు నిలిపివేయడంపై 150 మంది న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు.కోర్టులు ఆచరిస్తున్న అసాధారణ పద్ధతులపై జోక్యం చేసుకోవాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు.లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు మంజూరు చేసిన బెయిల్ ఆర్డర్ ఉత్తర్వులు అప్‌లోడ్ చేయడానికి ముందే ఢిల్లీ హైకోర్టులో ఈడీ ఎలా సవాల్ చేసింది?, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధీర్ కుమార్ జైన్ ఈడీ సవాల్‌పై ఎలా విచారణ చేపట్టి ఆర్డర్‌ను హెూల్డ్‌లో ఉంచారు? బెయిల్ అమలును ఎలా నిలిపివేశారు? అని ప్రశ్నించారు. భారత న్యాయవ్యవస్థ చరిత్రలో ఇలాంటివి ఎప్పుడూ చూడలేదని, ఇది న్యాయవాదుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించిందని


వివరాలు 2లో


## బడ్జెట్ సమావేశాలకు మూహూర్తం ఫిక్స్.. 23న కేంద్ర బడ్జెట్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై06:** కేంద్ర బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ప్రధాని మోదీ 3.0 కేబినెట్‌లో తొలి బడ్జెట్‌ను 23న ప్రవేశపెట్టనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. కాగా ఈనెల 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు శనివారం ప్రకటించారు. ఈ సమావేశాలు ఆగస్టు 12 వరకు కొనసాగనున్నాయని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు.కాగా లోక్‌సభ ఎన్నికలకు ముందు, ఫిబ్రవరి 1న పార్ల మెంటులో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఎన్నికల అనంతరం పూర్తి స్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు అప్పట్లోనే చెప్పారు. ఎప్పటిలా సూట్‌కేసులో కాకుండా రాజ ముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే కొత్త సంప్రదాయానికి నిర్మలా శ్రీకారం చుట్టారు.

## నీట్-యూజీ కౌన్సిలింగ్ వాయిదా

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై06:** నీట్-యూజీ కౌన్సిలింగ్ వాయిదా పడింది. నేటి నుంచి జరగాల్సిన కౌన్సిలింగ్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) వాయిదా వేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కౌన్సిలింగ్ వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.ఎల్లుండి సుప్రీంకోర్టులో నీట్ పరీక్షలపై వాదనలు జరగనున్నాయి.నీట్ పరీక్షలో అక్రమాలపై దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రధాన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. కౌన్సెలింగ్‌ను వాయిదా వేసేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. నీట్ పరీక్ష పిటిషన్లపై తదుపరి విచారణను జూలై 8కి వాయిదా వేసింది. అయితే నేపథ్యంలో తాజాగా ఎన్టీయే నీట్ కౌన్సిలింగ్‌ను వాయిదా వేసినట్లు ప్రకటించింది.మరోవైపు.. నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో శుక్రవారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ పరీక్షను రద్దు చేసేది లేదని తేల్చి చెప్పింది. పోటీ పరీక్షలను పారదర్శక రీతిలో నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని కేంద్రం స్పష్టం చేసింది. నీట్ పేపర్ లీకేజి కేసులో ఇప్పటికే నిందితులను అరెస్ట్ చేశామని, సీబీఐ దర్యాప్తునకు ఆదేశించామని తన అఫిడవిట్‌లో వెల్లడించింది.





## సీఎం రేవంత్‌కి విశ్వహిందూ పరిషత్ బహిరంగ లేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై06:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విశ్వహిందూ పరిష త్ బహిరంగ లేఖ రాసింది. భద్రాచలం శ్రీరాముడి భూముల రక్షణకై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. శ్రీరాముడి దేవాలయం తెలంగాణలో, ఆస్తులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సరైన నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం" అని విశ్వహిందూ పరిషత్ లేఖలో పేర్కొంది.



# ఎపి ,తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఇవే

### - వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి భట్టి...

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై06:** హైదరాబాదులో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంహాజరైన చంద్రబాబు, రేవంత్ రెడ్డిసమావేశం అనంతరం ఉభయ రాష్ట్రాల మంత్రుల ప్రెస్ మీట్పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న విభజన అంశాల పరిష్కారం కోసం నేడు ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి హైదరాబాదులో సమావేశమయ్యారు. ప్రజాభవన్ లో ఒక గంట 45 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. సీఎంల సమావేశం ముగిసిన అనంతరం తెలంగాణ, ఏపీ మంత్రులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇవాళ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ నుంచి నేను, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఏపీ నుంచి సత్యప్రసాద్, జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేశ్ అందరం ఈ సమావేశానికి హాజరయ్యామని వెల్లడించారు."ఈ సమావేశంలో అనేక అంశాలపై లోతుగా చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సంబంధించి, ఇరు రాష్ట్రాలకు చెందిన అపరిష్కృత అంశాలపై త్వరితగతిన చర్చించుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచనతో ఈ సమావేశాన్ని నేడు ఏర్పాటు చేయడం జరిగింది. విభజన చట్టంలోని పెండింగ్ అంశాలకు ఈ సమావేశంలోనే పరిష్కారం లభిస్తుందని మేం ఆశించలేదు. కాకపోతే, వీటికి పరిష్కార మార్గాలు చూపించడానికి



విధానపరమైన వ్యవస్థలు ఏర్పాటుకు రెండు రాష్ట్రాల సీఎంలు సహా ప్రతినిధుల బృందాలు కూలంకషంగా చర్చించి ఒక నిర్ణయానికి వచ్చాం. ముందుగా, రెండు రాష్ట్రాల ఉన్నతస్థాయి అధికారులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల సీఎస్ స్థాయి అధికారులు, రాష్ట్రానికి ముగ్గురు ఉన్నతాధికారుల చొప్పున సభ్యులు ఉంటారు. ఈ కమిటీ మరో రెండు వారాల్లో సమావేశమై వారి స్థాయిలో పరిష్కారం లభించే అంశాలపై చర్చిస్తుంది. ఈ ఉన్నతస్థాయి అధికారుల కమిటీ ద్వారా కూడా పరిష్కారం కాని అంశాలు ఏవైనా ఉంటే రెండు రాష్ట్రాల మంత్రులతో కూడిన ఒక కమిటీ వేయాలని నిర్ణయించాం.అపరిష్కృత అంశాలపై ఈ మంత్రుల కమిటీ సమావేశమై చర్చిస్తుంది. మంత్రుల కమిటీలో పరిష్కారమైన అంశాలను ముఖ్యమంత్రుల స్థాయిలో అంగీకరించడం జరుగుతుంది. ఒకవేళ మంత్రుల కమిటీ ద్వారా కూడా ఏవైనా అంశాలకు పరిష్కారం లభించకపోతే, మళ్లీ ముఖ్యమంత్రుల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ విధంగా మొత్తం మూడు దశల్లో సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ సిద్ధం చేశాం. ఈనాటి సమావేశంలో ప్రాథమికంగా తీసుకున్న నిర్ణయం ఇదే.ఇక, ఇదే సమావేశంలో మరో అతి ముఖ్యమైన నిర్ణయం కూడా తీసుకున్నాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రీతిలో యాంటీ నార్కొటిక్స్ డ్రైవ్ చేపడుతోంది. అడిషనల్ డీజీ స్థాయి అధికారి నేతృత్వంలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి డ్రగ్స్ కు వ్యతిరేకంగా కఠిన నిర్ణయాలు తీసుకుటాం. సైబర్ నేరాలతోనూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడి కార్యాచరణ కోసం రెండు తెలుగు రాష్ట్రాలు ఒక సమన్వయ కమిటీ ద్వారా సమర్థవంతంగా పనిచేయగలిగితే సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నాం. ఈ మేరకు నేటి సమావేశంలో విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. ఇవీ ఈనాటి సమావేశానికి చెందిన ముఖ్యమైన అంశాలు" అని భట్టి విక్రమార్క

## ఇ.వి వాహనాల ఉత్పత్తి కేంద్రంగా తెలంగాణ: మంత్రి శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై06:** విద్యుత్తు వాహనాలు, లిథియం బ్యాటరీల తయారీ పరిశ్రమలకు ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇ.వి వాహనాల ఉత్పత్తి కేంద్రంగా రాష్ట్రం అగ్రస్థానంలో నిల్చేలా కృషి చేస్తామని శనివారం నాడు గోల్డ్ స్టోన్ ప్రసాద్ ఆధ్వర్యంలో తనను కలిసిన 'ఈటో' ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాల సంస్థ ప్రతినిధులకు ఆయన హామీ ఇచ్చారు. ఏటా పది వేల యూనిట్ల తయారీ సామర్థ్యంతో ఈటో అటో ఎలక్ట్రిక్ సంస్థ జడ్చెర్ల వద్ద ఏర్పాటు చేసిన పరిశ్రమను మరింత విస్తరించాలని మంత్రి సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతున్నందున విదేశీ పెట్టుబడులను తీసుకురావాలని మంత్రి సూచించారు. దీనికి ప్రభుత్వం తరపున అన్నిరకాలుగా సహకరిస్తామని చెప్పారు. మహిళా ఆటో డ్రైవర్లను ప్రోత్సహించేందుకు ఈటో సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని శ్రీధర్ బాబు ప్రశంసించారు. హైదరాబాద్, జిల్లా కేంద్రాల్లో మహిళలకు డ్రైవింగ్ లో శిక్షణ ఇవ్వడం ద్వారా వారు సొంతంగా ఉపాధి పొందేలా తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వానికి తగిన సూచనలు చేస్తే ప్రోత్సాహకాలపై విధాన నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి తెలిపారు.

## ఎపి, తెలంగాణ సిఎంల సమావేశం: స్వాగతించిన బిజెపి..



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై06:** ముస్లింలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. మతపరమైన రిజర్వేషన్లకు మాత్రమేనని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నేడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి లక్ష్మణ్, బీజేపీ నేతలు నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విభజన సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. విభజన అంశాల విషయం లో ప్రాంతీయ ను రెచ్చగొట్టి రాజకీయంగా ఉపయోగించుకోవద్దని కోరారు. చర్చలు ఫలప్రదం అవుతాయని భావిస్తున్నట్లు చెప్పారు.. కొన్ని కొన్ని విషయాలలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పట్టు విడుపులు ప్రదర్శించాలని కోరారు.

### రెండు రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ..

కేంద్రం, ప్రధాని మోడీ రెండు రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. తిరుపతి పవిత్రతను కాపాడాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కి బహిరంగ లేఖ రాస్తున్నా అన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నెహ్రూ విధానాలను మరిచిపోయి మొన్నటి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూసిందని తెలిపారు. 370ఆర్టికల్ తర్వాత నరేంద్ర మోదీ జమ్మూ కాశ్మీర్ ప్రజలకు రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. మోదీ ప్రభుత్వం మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు.

### ముస్లిం రిజర్వేషన్‌లకు వ్యతిరేకం కాదు..

బీజేపీ ముస్లింలకు వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ విష ప్రచారం చేసిందని మండిపడ్డారు. మతపరమైన రిజర్వేషన్లను మాత్రమే బీజేపీ వ్యతిరేకించిందన్నారు. రిజర్వేషన్లు రద్దు, రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసి లోక్ సభ ఎన్నికల్లో లబ్ధి పొందిందన్నారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి భారత దేశం విచ్ఛిన్నానికి కాంగ్రెస్ పాల్పడిందన్నారు.

## సీఎం కేజ్రీవాల్ బెయిల్ నిలిపివేత..

(మొదటి పేజీ తరువాయి)

9 పేజీల లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా న్యాయవాదుల సమర్పణలను న్యాయమూర్తులు తమ ఆదేశాలలో రికార్డ్ చేయడం లేదని న్యాయవాదులు ఆరోపించారు. ఇది కోర్టు చరిత్రలో మొదటిసారి అని, ఇది చాలా అసాధారణమైనదని పేర్కొన్నారు. దీనిని సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విచారణ సమయంలో చేసిన సమర్పణలను న్యాయవాదుల ముందు, కేసు వాయిదా వేయడానికి ముందు రికార్డ్ చేయాలని ఆదేశాలు జారీ చేయవలసిందిగా అభ్యర్థించారు.బెయిల్ మంజూరులో జాప్యం గురించి ప్రస్తావిస్తూ.. 'ముఖ్యంగా ఈడీ, సీబీఐకు సంబంధించిన కేసుల్లో న్యాయమూర్తులు ఎక్కువ వ్యవధిలో విచారణ తేదీలు ఇస్తారు. బెయిల్ విషయాలను త్వరగా పరిష్కరించరు. న్యాయ సూత్రాలకు, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ హామీకి ఇది విరుద్ధం.ఈ దేశ ప్రజలు ఎంతో ఆశతో, విశ్వాసంతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు.

## ప్రభుత్వంలో విలీనంపై మంత్రి దామోదర్ రాజనర్సింహకు సాక్స్ నేతల వినతి

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై06:** సాక్స్ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం లేదా రెగ్యులరైజ్ చేయాలని సాక్స్ ఉద్యోగ సంఘం నేతలు తెలంగాణ సాక్స్ యూనియన్ నాయకులు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రికి వారు వినతిపత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వము 2014లో సాక్స్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వము విలీనం చేసుకున్నా లేదా రెగ్యులర్ చేసుకున్న తమకు ఎలాంటి అభ్యంతరము లేదని, తాము ఏ విధంగా అయితే డబ్బులు పంపించడం జరుగుతుందో అదే విధంగా ప్రతి సంవత్సరం డబ్బులు పంపించడం జరుగుతుందని సూచించిన విషయాన్ని వారు మంత్రికి వివరించారు.కేంద్ర ప్రభుత్వ నివేదికను మంత్రికి చూపించి దీని ఆధారంగా తమకు న్యాయం చేకూర్చాలని మంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ హాస్పిటల్ లో గత 20 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వములో ఈ ఉద్యోగులను విలీనం చేసుకోవాల్సిందిగా మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే సాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి ఫోన్



చేసి విలీనం అంశంపై రిమార్కును పంపించవలసిందిగా కోరినట్లు సంఘం నేతలు తెలిపారు. మంత్రి స్పందించిన తీరుపై ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు ఎ రంజిత్ కుమార్, టి.శివప్రసాద్, శ్రీదేవి తదితరులు హాజరయ్యారు.

## రక్షణశాఖకు భూములు ఎక్కడ ఇవ్వాలి...?

### 7 జిల్లాలో ప్రభుత్వ భూముల వివరాలను సేకరిస్తున్న హెచ్ఎండిఏ అధికారులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై06:** నగరంలో నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్, డబుల్ డెక్కర్ కారిడార్ల కోసం రక్షణ శాఖ నుంచి భూములను తీసుకుంటున్న హెచ్ఎండిఏ ఆ శాఖకు ఎక్కడ భూములు కేటాయించాలన్న విషయమై కసరత్తు చేస్తోంది. హెచ్ఎండిఏ పరిధిలోకి వచ్చే 7 జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ భూములపై ఇప్పటికే హెచ్ఎండిఏ అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ రెండు కారిడార్లలో రక్షణ శాఖ భూములు 168.55 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం సేకరించనుంది. దీని ప్రకారం ఇతర ప్రాంతాల్లో 1,000 ఎకరాలకు పైనే అప్పగించాల్సి ఉంటుంది. తర్వాతే ఈ రెండు కారిడార్ల పనులు ప్రారంభం అవుతాయని ప్రభుత్వం పేర్కొంటుంది. ఈ క్రమంలోనే హెచ్ఎండిఏ అధికారులు భూముల అన్వేషణ కోసం రంగంలోకి దిగారు. రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాలోని హెచ్ఎండిఏతో పాటు ప్రభుత్వ భూములపై వారు దృష్టి సారించారు.

## బిఆర్ఎస్‌కు మరో షాక్

### - కారు దిగి హస్తం పార్టీలో చేరిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి
### - పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై06:** రాష్ట్రంలో అధికారం కోల్పోయి, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న బిఆర్ఎస్ పార్టీకి వరుసుగా షాకులు తగులుతున్నాయి. కారు గుర్తుపై గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం అర్ధరాత్రి ఆరుగురు ఎమ్మెల్సీలు ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ క్రమంలోనే గులాబీ బాస్‌కు మరో షాక్ తగిలింది. తాజాగా, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి శనివారం ఉదయం సిఎం రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదారంగా ఆహ్వానించారు. కాగా, ఈ రెండురోజుల్లో మరో ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం పార్టీలో చేరుతారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది.



## భద్రకాళి దేవాలయంలో శాకాంబరి ఉత్సవాలు ప్రారంభం



**తొలి అక్షరం/వరంగల్, జులై 6 :** శనివారం నుండి ఈనెల 21 వరకు శ్రీ భద్రకాళి దేవాలయంలో శాకాంబరి నవరాత్రి మహోత్సవములు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శేషు తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని శాకాంబరి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. అమ్మవారికి సహస్ర కలశాభిషేకంతో శాఖంబరి మహోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఉదయం కాళీ క్రమంలో, సాయంత్రం కామేశ్వరి క్రమంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## పోస్ట్ ఆఫీస్‌లో రూ.40 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసిన చిన్ననాటి మిత్రులు



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై6:**ఇనుకుర్తి మండలానికి చెందిన నద్దునురి శీను గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణిం చాడు. అతనికి భార్య శిరీష కూతురు శ్రీనిక ఉన్నారు ప్రస్తుతం శ్రీనిక ఎనిమిదవ తరగతి చదువుతుంది తన చిన్ననాటి స్నేహితులు ఎస్ఎస్సి బ్యాచ్ 2000-2001 జడ్పీస్ ఇనుగుర్తి శ్రీనిక పేరు మీదుగా 40 వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి తన తాతగారైన పిండి వెంకన్న కి శ్రీనికాకు ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్ను అందజేయడం జరిగింది.తన చిన్ననాటి స్నేహితులు శ్రీరామ్ చందర్,గండి అశోక్,ఆవుల యాకన్న,ఎండి సలీం,మెట్టు రాజు,జడల యాకన్న, తోట వీరన్న,వద్దిరాజు శ్రీను,బొల్లోజు శ్రీనివాస చారి, వడ్డేపల్లి లక్ష్మీనారాయణ,యంజాల కుమార స్వామి, ఎర్రం శీను, పొన్నం కవిత,కుమార్,ఆవుల వీరన్న, ఇంకా వారి బాల్య మిత్రులు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన రామ సహాయం మాధవి రెడ్డి




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై6:** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డిని శనివారం ఖమ్మం లోని వారి నివాసంలో కలిసి ఖమ్మం పార్లిమెంట్ నుంచి అత్యధిక మెజారిటీ తో గెలిసినందులకు గాను శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి, మాధవి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి చంద్రయ్య చారి,అద్దంకి కోటయ్య చారి,కూసుమంచి మండల యువజన కాంగ్రెస్ నాయకుడు ఎల్లావుల రవి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమంను విజయవంతం చేయండి

### -ఎమ్మార్పీఎస్ తొర్రూర్ మండల అధ్యక్షులు తలారి అశోక్

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై6:**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావించి రేపటితో 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తొరూర్ పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయాలని వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వం బలపరచాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రేపు 7జూలై ఉదయం 8గంటలకు తొర్రూర్ లో గల కంటాయపాలెం రోడ్డులో ఉన్న ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాని అందరు విచ్చేసి జయప్రదం చేయగలరని కోరనైనది.

# సీతారామ ప్రాజెక్టు ద్వారా ఏజెన్సీకి సాగునీరు అందించాలి

- సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,గౌని ఐలయ్య



**తొలి అక్షరం/ఇల్లందు, జులై 6 :**సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతానికి సాగునీరు అందించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు,గౌని ఐలయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.ప్రతి ఎకరానికి సాగునీరు అందించే ప్రాజెక్టుగా సీతారామ ఎత్తి పోతల ప్రాజెక్టు ఉంటుందని, అందులో భాగంగానే ఇల్లెందు నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని కేసిఆర్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసిందన్నారు.రోళ్లపాడు చెరువును రిజర్వాయర్ గా మార్చి దాని నుండి బయ్యారం చెరువుతోపాటు డోర్నకల్, పాలేరు నియోజకవర్గాలకు కూడా నీరందిస్తామని ప్రాజెక్ట్ డిపిఆర్ లో ప్రకటించారన్నారు. సీతారామ ప్రాజెక్టులో కీలక రిజర్వాయర్ గా మారే రోళ్లపాడు చెరువులోనే 2016 ఫిబ్రవరి 16న అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.మొదటి దశలో ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాల పరిధిలోని 26 మండలాలకు నీరందిస్తామని,తర్వాత దశలలో మిగతా ప్రాంతాలకు విస్తరింప చేస్తామని ప్రకటించి ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలిచారని అన్నారు. 26 మండలాల్లో 16 ఏజెన్సీ ప్రాంతంలోనివే అయినప్పటికీ ఈ మండలాల ఆయకట్టు మిగిలిన పది మైదాన మండలాల అయకట్టులో సగం కూడా లేదు. పైగా సీతారామ కింద పేర్కొన్న ఆయకట్టులో మూడింటి 2వంతులు పాత ఆయకట్టు స్థిరీకరణకే కేటాయించారని అన్నారు. మొత్తం 6,74,387 ఎకరాల సాగు ప్రతిపాదనతో డిజైన్ చేయబడిన ఈ ప్రాజెక్టు ఆయకట్టులో 4,60,000 ఎకరాలు ప్రస్తుతం ఖమ్మం జిల్లా పరిధిలోనివే అన్నారు. అందులో 3,00,000 ఎకరాలు పాత ఆయకట్టు స్థిరీకరణ కోసమే డిజైన్ చేశారు.శంకు స్థాపన నాడే ఈ ప్రాజెక్టు డిజైన్ పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమ య్యాయని అన్నారు.ఏజెన్సీ తలాపున ప్రవహించే గోదావరి నదిపై నిర్మించే ఈ ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రథమ ప్రాధాన్యతగా ఏజెన్సీ సాగునీటి అవసరాలు తీర్చేదిగా ఉండాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించమని అన్నారు.2018లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ అధికార పార్టీలో చేరినప్పుడు సీతారామ ప్రాజెక్టు నీటిని ఇల్లెందు నియోజకవర్గంలో మొత్తానికి ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని,అందు కోసమే నియోజకవర్గ అభివృద్ధిలో బాగంగా అధికార పార్టీలో చేరానని చెప్పుకొని విస్మరించారని అన్నారు.ఇదంతా ఒకటైతే ఇప్పుడు జరుగుతున్నది మరొకటి తలాపున ఉన్న గోదావరి నీళ్లను ముందు ఏజెన్సీ ప్రాంతానికి ఇవ్వాలని జరుగుతున్న ఆందోళనను చల్లబరిచేందుకు రెండవ దశలో ఇస్తామంటూ ఇప్పటిదాకా దాటవేస్తూ వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు డీ పీ ఆర్ లో పేర్కొన్న ఏజెన్సీ ప్రాంత ఆయకట్టును కూడా అమాంతం తగ్గించి వేశారన్నారు.ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు చెరువును, బ్యాలెన్స్ రిజర్వాయర్ గా మారుస్తామన్న బయ్యారం చెరువును డిజైన్ నుండి తీసేసారన్నారు.కేవలం నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కోసం అవసరమైన పనులకే టెండర్లు నిర్వహించి గుట్టు చప్పుడు కాకుండా పనులు చేసుకుపోతున్నారు. కానీ ఇక్కడి నీటిని ఇక్కడ ఏజెన్సీ ప్రాంతానికి ఇవ్వకుండా నాగార్జున సాగర్ కాలువలకు అనుసంధానం చేసి మైదాన ప్రాంతానికి తీసుకెళ్తుంటే ప్రజాప్రతినిధులు నోరు విప్పడం లేదన్నారు.డిపిఆర్ లో ప్రకటించిన ఆయకట్టును కూడా తగ్గించి,ఏడు సంవత్సరాలు క్రితం శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు చెరువును,సాగునీటితో పాటు ఉక్కు పరిశ్రమ నీటి అవసరాలను కూడా తీరుస్తుందని చెప్పిన బయ్యారం చెరువును డిజైన్ నుండి తొలగిస్తుంటే చోద్యం చూస్తున్నారని విమర్శించారు. శంకుస్థాపన నాడు టిఆర్ఎస్ తరపున మంత్రిగా వున్న తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యేగా వున్న కోరం కనకయ్యలు నేడు అధికార కాంగ్రెస్ పార్టీలో అదే స్థానాల్లో వున్నారని,ఆంధ్రప్రదేశ్ లో జరిగిన జలదోపిడిని మించి జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు నీటి మళ్లింపును వీరు ఎలా సమర్థిస్తున్నారని అన్నారు. టిఆర్ ఎస్ ఏజెన్సీ ప్రాంతానికి చేసిన అన్యాయాన్ని సరిచేయాల్సిన కాంగ్రెస్ అంతకు మించిన ద్రోహానికి పాల్పడుతోందన్నారు. రోళ్ళపాడును రిజర్వాయర్‌గా మార్చి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ ప్రాంతానికి సాధించు కునేందుకు రెండు న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్వహించే దశలవారీ ఆందోళన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, తుపాకుల నాగేశ్వరరావు,గౌని నాగేశ్వరరావు, పొడుగు నరసింహారావు,కొక్కు సారంగ పాణి,మోకాళ్ళ రమేష్,తోడేటి నాగేశ్వరరావు,ఎనగంటి రమేష్, రావురి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా చెక్కు చెరగని ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానం

### - ఎమ్మార్పీఎస్ 30ఏండ్ల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూలై6:** మూడు దశాబ్దాల పోరాటం ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదటి దశబ్ద పోరాటం 1994 జులై 7న ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం సముద్రం ఒడ్డున ఈదుముడి గ్రామంలో 20 మంది యువకులను మొదటగా చైతన్యం చేసి ఎమ్మార్పీ ఎస్,ఉద్యమం ప్రారంభం చేశారు.మహాజన నేత మందకృష్ణమాదిగ క్రమంగా గ్రామాలు, పట్టణాలు,రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. మహోత్తరమైన ఉ ద్యమ శక్తిగా వీరోచిత పోరాటాలు నడపడం వల్ల న1997 లో జస్టిస్ రామచంద్రరావు కమిషన్,రిపోర్ట్ 1998 వర్గీకరణ న్యాయబద్ధమని తేలింది.1999 రాష్ట్రపతి జీవో తోటి వర్గీకరణ అమలుకావడం జరిగింది.2000,సంవత్సరం నుండి 2004 నవంబర్ 4వ తేదీ వరకు వర్గీకరణ అమలు జరిగింది.చదువుకు నోచుకోని నిరక్షరాశు లుగా ఉన్న మాదిగ ప్రజలను,చైతన్యానికి దూరంగా ఉన్న మేధావుల ను విద్యార్థులను ఎమ్మార్పీఎస్, ఉద్యమానికిఅండ గా ప్రజాస్వామ్యవాదులను చైతన్యం చేసి అప్పుడున్న ప్రభుత్వాల మీదికి పోరాటం చేసిన మంద కృష్ణమాదిగ మొదటి దశబ్ద పోరాటం ఎన్నో కష్టాలు నష్టాలకు ఓర్చి ఎన్ని ఉద్యమాలు చేసి త్యాగాల ద్వారా సాధించుకున్న వర్గీకరణ పొలాలు అంద కుండా పోయాయి సెప్టెంబర్ 5 2004,రెండో దశాబ్ద పోరాటం పోరాటం 2004 నవంబర్ నుండి మలి విడత పోరాటాన్ని మందకృష్ణమాదిగప్రారంభించడం జరిగింది.2004 కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మీదమంద కృష్ణ మాదిగ విరోచితమైన పోరాటం చేయడం వలన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కేంద్రం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమాలఒత్తిడి ఫలితంగా 2004 డిసెంబర్ 10న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రాని కి నివేదిక నివేదించింది.అసెంబ్లీ చేసిన తీర్మానం మీద అందుకు అనుగుణంగా కేంద్రం తదుపరి చర్యలు తీసుకోవడంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాల ఒత్తిడి వలన 2005 సంవత్సరంలో మంత్రి కోనే రంగారావు నాయకత్వంలో ఒకసారి 2006 లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయక త్వంలో రెండవసారి 2007 లో మంత్రి పిల్లి సుభా ష్ చంద్రబోస్ నాయకత్వంలో మూడోసారి అఖిల పక్షాలు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని వర్గీకరణకు అనుకూలంగా త్వరగా నిర్ణయం తీసుకోవాలని అఖిలపక్షాలు విజ్ఞప్తి చేసి రావడం జరిగింది.అఖి లపక్షాలు చేసిన విజ్ఞప్తులతో పాటు ఎంఆర్పీఎస్ బలమైన ఉద్యమం ఒత్తిడి ఫలితంగా కేంద్ర ప్రభు త్వం దిగివచ్చి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఆంధ్రప్ర దేశ్ వరకు పరిమితం చేస్తూ 2007 సంవత్సరంలో కమిషన్ నియమించడం జరిగింది. ఉషామెహ్రా కమిషన్ రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలు వివిధ ఉద్యోగ వ్యవస్థలు విద్యావ్యవస్థలు పర్య టించి ఎంఆర్పీఎస్ దృఢ సంకల్పంతో నడిపిన ఉద్యమ ఫలితంగా వాస్తవాలను గమనించిన ఉషామెహ్రా కమిషన్ 2008 సంవత్సరంలో వర్గీక రణకు అనుకూలంగా రాజ్యాంగ సవరణ ద్వారా వర్గీకరణ సమర్షను పరిష్కరించాలని కేంద్రానికి నివేదిక అందించింది.ఉషామెహ్రా కమిషన్ చేసిన సిఫార్సులకు అనుగుణంగా వెంటనే పార్లమెంట్ ద్వారా చట్టం తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు కొనసాగించింది.ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్రాన్ని ఒప్పించి వర్గీకరణ చేయించి బాధ్య త తనదేనని మాట తప్పే లేదు మడత తిప్పేది లేదని ఎన్నో సందర్భాల్లో ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు బహిరంగంగానే ప్రకటిస్తూ వచ్చారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కేంద్రం లో ఎంతో పలుకుబడి ఉన్న మాలల వర్గం తీసుకొ చ్చిన ఒత్తిడితో చివరి నిమిషంలో వర్గీకరణ బిల్లు పెట్టకుండా మాదిగలకు వెన్నుపోటు పొడిచింది కాంగ్రెస్ పార్టీ,వర్గీకరణ కోసం ఎంతో శ్రమకోర్చి పోరాటం చేస్తున్న మాదిగ యువకుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏర్పడ్డ ఆగ్రహ జ్వాలలు కట్టలు తెంచుకోవడం జరిగింది అది సోనియా గాంధీ సభ లోనే మాదిగల నిరసన అగ్రహరూపం దాల్చడం జరిగింది.ఆ సమయంలోనే మాదిగ యువత కాంగ్రెస్ మమ్మల్ని మోసం చేసిందని ఆగ్రహంతో గాంధీభవన్ ఘటనకు పాల్పడడం జరిగింది.అలాంటి ఉద్రుక్త పరిస్థితుల్లో సోనియా గాంధీ తన సభను అర్ధాంతరంగా ముగించుకొని ఢిల్లీకి వెళ్లడం గాంధీభవన్ ఘటంలో పాల్గొన్న మాదిగ యువకిశోరాలు సురేందర్ మాదిగ, దామోదర్ మాదిగ,మహేష్ మాదిగ,వీరమరణం పొందడం జరిగింది.వారి మరణంతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలని మాదిగ ప్రజల్లో ఉత్పన్నమైన ఆగ్రహాన్ని చల్లార్చడానికి చివరి నిమిషంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించక లేకపోయామని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి వర్గీకరణ చట్టాన్ని చేస్తామని 2009 సంవత్సరంలో ఎన్నికల్లో మేనిఫె స్టోలో స్పష్టంగా పేర్కొంది.2009లో అధికారం లోకి వచ్చింది.రోశయ్య ముఖ్యమంత్రిగా మాదిగల మీద అవలంబిస్తున్న నిర్లక్ష్యానికి 2010న డిసెంబర్4న మాదిగ,ఉపకులాల యుద్ధ భేరి మోగింది.2012 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాదిగల ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించకుండా జాప్యం చేశారు.2014 జూన్2 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు జరగడం రాష్ట్రంలో బిఆర్ఎ స్ ప్రభుత్వం కేంద్రంలో బీజేపీ రావడం జరిగింది.మూడో దశబ్ద పోరాటం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధ కోసం గత అసెంబ్లీ తీర్మానంలో టిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చింది ఎస్సీ వర్గీకరణ కట్టుబడింది.2015 తెలంగాణ రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసింది డాక్టర్ రాజయ్య ఉప ముఖ్యమంత్రి ఆధ్వ ర్యంలో తీర్మానం చేసి అఖిలపక్షంతో ఢిల్లీ వెళ్లకుం డా మాదిగ జాతిని చేశారు. అధికారంలోకొస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపికి మాదిగ మరియు ఉపకులాల శక్తిని చాటడానికి నవంబర్ 27 2016 ఎమ్మార్పీఎస్ జరిపిన లిమాదిగల ధర్మ యుద్ధ మహాసభ లక్ష ణాదిమంది మాదిగల తో పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించ డం జరిగింది.ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్తానని నిండు శాసనసభలో ఇచ్చిన మాటను నిలుపుకోవాలని 2017లో మహాజ నేత మందకృష్ణమాదిగ కలెక్టరేట్ల దిగ్బంధానికి పిలుపునివ్వడం జరిగింది.ఆ పిలుపు లో భాగంగా పోలీసులతోబులాటలో భారతి మాదిగ మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురా లు మృతి చెందడం జరిగింది.ఎస్సీ వర్గీకరణ చట్ట బద్ధ సాధన కోసం దేశ రాజధాని ఢిల్లీ నగరాని కి మాదిగ జాతిని మొత్తాన్ని పిలిపించి నెల రోజుల పాటు నిరాహార దీక్షలు నిర్వహించి కేంద్ర మంత్రు లను రాజకీయ పార్టీలను సామాజిక న్యాయానికి అండగా ద నిలిచిన నిలిచారు.బిజెపి కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన హామీని నిలబెట్టుకో వాలని ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు.మాదిగల విశ్వరూప మహాసభ నవంబర్ 11న పెరేడ్ గ్రౌండ్ లో మందకృష్ణమాదిగ నాయకత్వంలో నిర్వహించడం జరిగింది.విశ్వరూప మహాసభకు ముఖ్యఅతిథిగా గౌరవ పెద్దలు భారత ప్రధానమం త్రి నరేంద్ర మోడీ రావడం మాది జాతి ఆకాంక్షను తెలుసుకోవడం మాదిగ జాతి చరిత్ర ఎంత గొప్పగా ప్రపంచ చరిత్రలోకి ఎక్కిందంటే మందకృష్ణమా దిగ నడిపిన ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే కుల ఉద్యమంగా ఏర్పడిన ఉద్యమం కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడ్డ జాతిని తల ఎత్తుకునే లా చేశారు.ఇంత మంది ప్రధాన మంత్రులు భార తదేశంలో ఉన్న మాదిగ జాతి ఆకాంక్ష నెరవేర్చ డానికి ఒకే ఒక్క ప్రధానమంత్రి గౌరవ పెద్దలు నరేం ద్ర మోడీ ధైర్యం ఇచ్చి మాదిగ జాతి ఉద్య మంలో పాల్గొంటానని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ నిబద్ధత చాటిన ప్రధానమంత్రి 2024 ఫిబ్రవరి 6,7,8 తేదీలలో భారత సుప్రీంకోర్టులో ఏడుగురితో కూడిన ధర్మాసనం విచారణ చేసి విచారణకు భారత ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ఏర్పాటు చేసి కేంద్ర క్యాబినెట్ చీఫ్ సెక్రటరీ ని నియమించి సుప్రీంకోర్టుకు భారత ప్రభుత్వానికి అనుసంధానంగా వర్గీకరణ ప్రక్రి యను తెలియజేయడానికి ఏర్పాటు చేశారు.సుప్రీంకోర్టు తీర్పు మూడు దశాబ్దాల పోరాటా వాదనను న్యాయబద్ధంగా రాజ్యాంగబద్ధంగా మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్లను అందిస్తాదని న్యాయమైన ముగింపు ఇస్తాదని మాదిగజాతి ఆకాంక్ష 30 ఏండ్లుగా ఎదురు చూస్తూనే ఉన్నాం విజయం ధర్మ వైపే ఉంటుందని మన జాతి నాయ కుడు మందకృష్ణమాదిగ విశ్వాసం, నమ్మకం,అవి శ్వాసమే మనల్ని విజయం వైపు నడిపిస్తున్నారు.



# విద్యార్థులతో నిండుగా సందడి లేని సర్కారు బడులు

**- పూర్వ వైభవానికి నోచుకోని సర్కారు బడులు**

**- సర్కారు బడుల వైపు మొగ్గు చూపని విద్యార్థులు**

**- బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదు తక్కువే**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూలై6:** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి పునః ప్రారంభం అయినప్పటికీ సర్కార్బడుల్లో నామమాత్రం గానే విద్యార్థుల నమోదు అవుతుండటం శోచనయమే ప్రతి గ్రామంలో విశాలమైన తరగతి గదులు ఆట స్థలం దాదాపుగా మౌలిక వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాల జిల్లా పరిషత్, మండల పరిషత్తు పాఠశాలలో ఒకప్పుడు గణనీయంగా విద్యార్థుల సంఖ్య ఉన్నప్పటికీ రాను రాను క్రమేణ విద్యార్థుల చేరికలు ప్రభుత్వ పాఠశాలలో తక్కువవడం గడిచిన గణాంకాలను బట్టి చూస్తే అవగతం అవుతుంది సర్కార్బడుల్లో అత్యంత ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయ బృందాలు ఉన్నప్పటికీ అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ అనుకున్నంత స్థాయిలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు ఆకర్షితులు కాకపోవడం కొంత నిరాశ జనకమే అనే చర్చ సాగుతుంది.

### విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచన ధోరణి మారాలి:

విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ ఆర్థిక స్తోమతను బట్టి తమ పిల్లలను విద్యా సంస్థల్లో చదివిస్తున్నారేమోననే భిన్న అభిప్రాయాలు లేకపోలేదు సర్కార్బడులంటే ఎటువంటి రుసుము లేని ఉచిత విద్యా కలిగినటువంటి పాఠశాలగా గుర్తింపబడినవి కాబట్టి తమ స్తోమతకు ఆర్థిక దర్పణానికి నిలువుటదమైన ప్రైవేట్ పాఠశాల వైపే విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపుతుండడంతో తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పించడం చాలావరకు జరుగుతుంది.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆర్థిక స్తోమత లేని వెనుకబాటు కలిగినటువంటి నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల శాతమే చాలా ఎక్కువే కానీ తర్వాతి పరిణామాలు కాల క్రమంలో ప్రభుత్వం ఉపాధ్యాయ నియమకాలు జరిపి మంచి విద్యావంతులైన ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య కనుగుణంగా దాదాపుగా నియామకం జరిపినప్పటికీ కూడా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రవేట్ పాఠశాల యొక్క భావన ప్రభావం విపరీతంగా విద్యార్థుల తల్లిదండ్రులలో పెరిగిపోయింది.

### సర్కార్బడులు ఉన్నతీకరించబడినప్పటికీ:

మౌళిక వసతులతో తరగతి గదులు విశాల ఆట మైదానంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన పథకం ఉచిత పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ నోట్ బుక్స్ తదితరమైనటువంటివి విద్యార్థులకు కావలసినవి అన్ని రకాల వసతులు ఉచితంగా అందజేస్తున్నప్పటికీ విద్యార్థులు సర్కార్బళ్ళకు ఆకర్షితులు కాకలేకపోవడం ఒక ఎత్తు అవుతున్నయేమో.

### సమిష్టి బాధ్యతగా సర్కార్బడులను బలోపేతం చేసుకోవాల్సిందే:

సర్కార్బడుల్లో అర్హత విద్య కలిగిన ఉపాధ్యాయ బృందాలు చాలా ఎక్కువే ఇలాంటి సర్కార్బడులో కూడా విద్యార్థులకు నమోదు



శాతం తగ్గిపోతుండడం కేవలం విద్యార్థుల తల్లితండ్రులలో ప్రవేట్ పాఠశాలపై ఒక రకమైన ఆకర్షణే కావచ్చు అనే సంశయం కలగక మానదు గతంతో పోలిస్తే అమ్మ ఆదర్శ కమిటీల నిర్వహణలో ప్రస్తుత బడి కార్యక్రమ నిర్వహణలో జరుగుతున్న సందర్భంగా సర్కార్బడులలో కూడా ఉత్తమ విద్యా ఫలితాలు సాధించు కుంటున్న పాఠశాలలు లేకపోలేదు వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న సర్కార్బడులు ఎక్కువ అవుతున్న సందర్భాలు లేకపోలేదు గతంతో పోలిస్తే అమ్మ ఆదర్శ కమిటీల నిర్వహణలో ప్రస్తుత బడి కార్యక్రమ నిర్వహణలో జరుగుతున్న సందర్భంగా ఇలాంటి తరుణంలో పాఠశాల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ చాలాచోట్ల ప్రతిస్పందనలు తల్లిదండ్రుల నుండి గ్రామాల నుండి విద్యార్థుల నుండి సమాజం నుంచి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది సమిష్టిగా అందరి బాధ్యతగా తమ తమ గ్రామాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారికి కావాల్సిన మౌలిక వసతులపై దృష్టి సారించి ఉత్తమ విద్యా బోధన అందించడానికి ఉపాధ్యాయులతో కలసి అత్యుత్తమైనటువంటి పూర్తిస్థాయిలో ఉచిత విద్యాబోధన అందిస్తున్న సర్కార్బడులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరూ ఆ దిశగా ఆలోచించవలసి ఉంది ఏదేమైనప్పటికీ బాధ్యతతో కూడినటువంటి విద్యా బోధన పర్యవేక్షణ మౌలిక వసతులు అనుకున్న స్థాయిలో ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు గణనీయంగా పెరగాల్సిన ఆవశ్యకత ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతైనా ఉందేమో.–(దాడిశెట్టి)

---


## ఐఐఐటీ బాసరకు ఎంపిక విద్యార్థి రాచకొండ జశ్వంత్



**తొలి అక్షరం/దంతాలపల్లి,జూలై6:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లి లో చదువుతున్న రాచకొండ జశ్వంత్ పదవ తరగతి వార్షిక పరీక్షలో టాపర్ గా నిలిచి ఐఐఐటీ బాసరకు ఎంపిక కావడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం రాచకొండ జశ్వంత్ ను తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి వేణు మాధవ రెడ్డి మాట్లాడుతూ...ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించాలని తెలియజేయడం జరిగింది. పాఠశాల ఇంచార్జ్ శ్రీదేవి,స్టాఫ్ సెక్రటరీ శ్రీ సురేందర్ గుప్త,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## భూ సేకరణ అవకతవకలపై విచారణ చేపట్టాలి





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై6:** మండలం లోని బీరోలు రెవెన్యూ పరిధిలో సీతారామ ప్రాజెక్టు కాలువ కోసం సేకరించిన భూముల నష్ట పరిహారంలో అక్రమాలు జరగాయని ఆరోపిస్తూ బీరోలు గ్రామస్తులు శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్కు ఫిర్యాదు చేశారు.భూములు కోల్పోయిన రైతులలో కొంద రికే నష్ట పరిహారం అందిందని, సేకరించిన భూముల్లో మూడు వ్యవసాయ బావులు ఉండగా.. ఏడుగురు రైతుల పేరిట రూ.1.36 కోట్లు చెల్లించారని ఇందులో స్ట్రక్చర్స్ గుర్తించేందుకు నియమించిన ఆర్డ బ్ల్యూఎస్ ఇంజనీర్ల పాత్ర ఉందని ఆరోపించారు. పరిహారం పొందిన రైతులకు రైతుబంధు కూడా వస్తుందని ఫిర్యాదులో విన్నవించారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఫిర్యాదు చేసిన వారిలో కొప్పుల రామిరెడ్డి,గుండా నవీన్ రెడ్డి,ముదిరెడ్డి మోహన్ రెడ్డి, తదితరులు కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## అన్ని ఉండి కూడా ఒంటరి అయిన మహిళ

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్6:** తండ్రి చనిపోవడంతో కూతురికి చెందాల్సిన ఆస్తిని చెందకుండా ఒంటరిని చేసి తీవ్ర ఇబ్బందులు పెడుతున్న సంఘటన చోటుచేసుకుంది.బాధితురాలు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన భవ్య అటు తండ్రీ మరణించి ఇటు తల్లి దూరమై ఒంటరిగా మిగిలిపోయిన భవ్య పరిస్థితి చూస్తే ఎంతో విషాదంగా మారింది.భవ్య భర్త సాయి కృష్ణను వెంటబెట్టుకొని ఇంటి స్థలం కోసం తిరగని ఆఫీస్ లేదు.ఎట్టి పరిస్థితుల్లో తన తండ్రికి చెందవలసిన ఆస్తిని భవ్యకి చెందే విధంగా గ్రామంలో కొందరు పెద్దలు పట్టుబట్టారు.అట్టి స్థలాన్ని ఆమెకు చెందేలాగా గ్రామపంచాయతీ అధికారులు మండల అధికారులు స్పందించి వెంటనే ఆ స్థలాన్ని ఆమె రిజిస్ట్రేషన్ చేయాలని వేడుకుంటుంది.విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.అనంతరం తన సమస్యను విలేకరులతో చెప్పి తన బాధను విన్నవించింది.



---

## రంగనాయక స్వామి గుట్టపై కోనేరు మూసివేత

**- ఆందోళనకు దిగిన హిందూ ధార్మిక సంఘాలు**





**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై6:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పాత బజార్ వద్ద పెద్ద గుట్ట మీద ఉన్న శ్రీ రంగనాయక స్వామి ఆలయం దగ్గర ఉన్న 700 సంవత్సరాల క్రితం వెలిసిన కోనేరు ను అభివృద్ధి పేరుతో గుడి నిర్వాహకుడిని అని చెప్పుకునే రవితేజ కోనేరు ముసి వేయడంతో శుక్రవారం మధ్యాహ్నం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చక్కర్లు కొట్టాయి.ఈ నేపథ్యంలో హిందూ ధార్మిక సంఘాలు ఆందోళనకు పిలుపునివ్వడంతో బాదేపల్లి హనుమాన్ దేవాలయం నుండి పెద్ద ఎత్తున హిందూ మతము ధార్మిక సంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు ఊరి పెద్దలు పెద్ద ఎత్తున వందలాది మంది భక్తులు ర్యాలిగా రంగనాయక స్వామి ఆలయం గుట్ట మీదకు చేరుకున్నారు.అనంతరం పోలీసులు,రెవెన్యూ శాఖ అధికారులు, తహసిల్దార్, సిఐలు కలిసి కోనేరు మూసివేసిన స్థలాన్ని సందర్శించారు.అనంతరం కోనేరు ను జేసిబి తవ్వి తీశారు.అనంతరం హిందూ ధార్మిక సంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా నాయకులు భక్తులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.అనంతరం జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని కోనేరు మూసివేసిన గుడి నిర్వాహకుడిని అని చెప్పుకుంటున్న రవితేజ ను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ సత్యనారాయణ రెడ్డి,సిఐ ఆదిరెడ్డి లకు వినతి పత్రాన్ని సమర్పించారు.కొందరు కావాలని గుడిని కనుమరుగు చేసేందుకు కుట్రలో భాగంగానే ఈ పని చేశారని ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా సిఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ...బాదేపల్లి రంగనాయక స్వామి గుట్ట పై కోనేరు మూసివేసిన ఘటనపై మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాలతో వెంటనే రవితేజ ను పోలీస్ స్టేషన్ కు పిలిచి కోనేరు ముసి వేయడం నేరమని వెంటనే దానిని త్రవ్వలని హెచ్చరించినట్లు సిఐ ఆదిరెడ్డి తెలిపారు.చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

## భారతదేశం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు వర్థంతి

**-డివిజన్ కేంద్రంలో పలు దళిత సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**




**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై6:**భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి సందర్భంగా తొర్రూర్ శివార్ వెలికట్ట పాల కేంద్రం సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించనైనది తదుపరి జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ జనరల్ సెక్రెటరీ దళితరత్న సోమరపు ఐలయ్య మాట్లాడుతూ...బాబు జగ్జీవన్ రామ్ మన దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసే విధంగా కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో శాఖలను నిర్వహించి తనదైన ముద్ర వేసి భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటే విధంగా కృషి చేశారని కొనియాడారు.అంతేకాకుండా పార్లమెంటులో దళిత బడుగు బలహీన వర్గాల కొరకు చట్టాలను రూపొందించి వాటిని అమలుపరిచే విధంగా కృషి చేసినారని అన్నారు.ఈ దేశంలో ఉండబడిన అసమానతలకు వివక్షతలకు అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన గొప్ప నాయకుడు అని వాటిని రూపుమాపడం కొరకు చట్టాల ద్వారా ఉద్యమించిన ఆదర్శ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అలాంటి నాయకుని ఆశయం ఆలోచన అయినా సామాజిక సమానత్వం కోసం నేటి సమాజంలో ఉండబడిన దళిత బడుగు బలహీన వర్గాలు చైతన్యమంతమై వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెలికట్ట గ్రామ ప్రముఖులు పోసాని రాములు,బత్తుల యాకయ్య,బందు రవి,దీకొండ యాకన్న,ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు డి కిషన్ నాయక్,బందు వెంకన్న,వివిధ సంఘాల నాయకులు,రాయిశెట్టి వెంకన్న,రాయిశెట్టి ఉపేందర్, ఎండి అమర్,బంద్ సంజీవ,జెటికు నాయక్, జె.రమేష్,జె స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కోతులు బాబాయ్ కోతులు

**- దేవస్థానం ఆవరణలో భక్తులను ఇబ్బంది పెడుతున్న ఫోటోలు**

**- మనసులపై ఎగబడి కరుస్తున్న కోతులు**

**- గత నెల రోజుల క్రితం సుమారు 20 మందిపై కోతులుదాడి**

**- పట్టించుకోని అధికారులు**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై 6:** మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో తండాలలో కాలనీలో కోతుల బెడతతో జనం బెంబేలెత్తిపోతున్నారు.రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతుండంతో నడవాలంటేనే భయపడుతున్నారు. రోజంతా ఇళ్లలోనే తిష్టవేసి సరుకులు చిందర వందరగా పడేసి ఎత్తుకుపోతున్నాయి.కోతులను బయటకు తరిమేందుకు ప్రయత్నిస్తే ఇంట్లో జనాలపై దాడి చేస్తున్నాయని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడద రోజురోజుకూ తీవ్రంగా పెరగడంతో సమస్యలు ఎక్కువ అవుతున్నాయి.రద్దీ ప్రదేశాల్లో సైతం కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు వద్ద కూడా కోతులు ఉంటుండటంతో స్థానికులు భయాందోళనకు గురౌతున్నారు.ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు,చిన్నపిల్లలు రోడ్ల పైకి రావాలంటే భయపడి బిక్కుబిక్కుమంటూ ఇళ్లల్లోనే ఉంటున్నారు. ఇటీవల కోతులు దాడి చేయడంతో కొందరు ఆసుపత్రి పాలైన సంఘటనలు కూడా ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి విముక్తి కలిగించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## కృష్ణ యాదవ్‌ను పరామర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై6:** బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ తండ్రి నారాయణ(76)గత రెండు రోజుల క్రితం మరణించారు.విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జడ్చర్ల మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలోని కృష్ణ యాదవ్ నివాసానికి చేరుకుని బుర్గుపల్లి కృష్ణ యాదవ్ ను మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పరామర్శించారు.అధైర్య పడవద్దని అన్ని విధాలా అండగా వుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరాటే శ్రీను,లింగంపెట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆగాదంతో కాడెద్దు మృతి



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై6:** కేసముద్రం మండలం అన్నారం గ్రామ శివారులో కిష్టాపురం రైతు భూక్యా వీరన్న చెందిన సుమారు 70,000 వేల విలువగల కాడె ఎద్దు మేత కోసం వెళ్లి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సంబంధించిన లెవెన్ కె.వి తీగలు తగిలి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన జరిగింది. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో మృతి చెందిన కాడె ఎద్దు వద్ద రైతు భూక్యా వీరన్న స్వరూప దంపతులు బోరుమని విలాపించారు.

# మిర్యాలగూడ డయాలసిస్ సెంటర్‌లో అవకతవకలు

**- పేషెంట్స్‌కి తక్కువ డయాలసిస్లు పెట్టి ఎక్కువ బిల్లులు వసూలు చేస్తున్న వైనం**

**- ఒక వ్యక్తికి ఒకేరోజు రెండుసార్లు డయాలసిస్ చేయించుకుంటున్నట్లు రికార్డులో చూపిన వైనం**

**తొలి అక్షరం/మిర్యాలగూడ,జూలై6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ రోగులకు ఫ్రీగా ఆరోగ్యశ్రీ నుండి డయాలసిస్ చేస్తుంది. నెలకు పది నుంచి 13 డయాలసిస్ లు వారానికి మూడుసార్లు ప్రతి వ్యక్తికి ఫ్రీగా సర్వీస్ చేస్తుంది మిర్యాలగూడలో సాప్ మెడికల్ నెఫ్రో కేర్ వారు కాంటాక్ట్ పద్ధతిలో గవర్నమెంట్ నుంచి లీజు తీసుకొని నడిపిస్తున్నారు. ఒక్కొక్క డయాలసిస్ కి 1400 నుండి 2000 వరకు గవర్నమెంట్ నుండి డబ్బులు పొందుతున్నారు. కానీ వసతులు అరకోర మాత్రమే.ఒక వ్యక్తికి 24 గంటల తర్వాత మరలా డయాలసిస్ పెట్టాలి కానీ మిర్యాలగూడ సెంటర్ లో మాత్రం ఒకే రోజు రెండు సార్లు వచ్చినట్లు థంబ్ తీసుకుంటున్నారు ఒకే రోజు 6: కి ఇన్,11:30 కి అవుట్, మరల అదే రోజు 12.40 కి ఇన్ 6:40 కి అవుట్ థంబ్ నిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలి.ఇది సమస్త నిర్లక్ష్యమా,సెంటర్ ఎగ్జిక్యూటివ్ నిర్లక్ష్యమా, సిబ్బంది నిర్వాకమా తెలియాల్సి ఉందిఅని పేషెంట్స్ వాపోతున్నారు.

# లంచ్ టేబుల్స్ అందజేయడం అభినందనీయం

**- వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొండ యాకన్నగౌడ్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై6:** తొర్రూర్ మండలం వెంకటాపురం గ్రామము లోని వెంకటాపురం సేవా ట్రస్ట్ కు కనుకుట్ల సూర్యనారాయణ రూ.4,500 విలువ గల లంచ్ టేబుల్స్ సహాయం చేయడం అభినందనీయం అని వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొండ యాకన్న తెలియ చేశారు. సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొండ యాకన్నగౌడ్ మాట్లాడుతూ...సహాయం చేయ గలిగే స్తోమత ఉన్న వారు ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చు కోవాలని తెలియ చేశారు .వెంకటాపురం సేవా ట్రస్ట్ దాత ల సహకారంతో సేవా ట్రస్ట్ లోని సభ్యుల సహకారం తో మరింత ముందుకు వెళ్లేందుకు కృషి చేసి సేవే లక్ష్యం గా ముందుకు సాగుతానని తెలియ చేశారు. ట్రస్ట్ కు లంచ్ టేబుల్స్ అంద జేసిన సూర్యనారాయణ కు,వారి కుటుంబ సభ్యుల కు కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న మిత్రులు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై6:** తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రం లోని సిద్ధార్థ హై స్కూల్ లో చదువుకున్నటువంటి 2006-2007 బ్యాచ్ విద్యార్థుల లో ఒకరైన అమ్మాపురము గ్రామ పంజాల శ్రీకాంత్ గౌడ్ కుమారుడు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడం తో తోటి పూర్వ విద్యార్థులు వారి తో చదువు కున్న బాధిత స్నేహితుడు పి శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వెయ్యిల రూపాయల ఆర్థిక సహాయం అంద జేసి మానవత్వం చాటు కున్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,ప్రతి ఒక్కరు ఆపద లో ఉన్న స్నేహితుల ను ఆదు కోవాలని తెలియ చేశారు.తమ తో పాటు చదువు కున్న శ్రీకాంత్ కుమారుడు చిన్న వయస్సు లోనే మృతి చెందడం బాధ కరమన్నారు.ఆర్థిక సహాయం అంద జేసిన వారి లో స్నేహితులు పొడిశేటి.మధు,గట్ల సతీష్,పల్లె సురేష్, సల్వోజి, నరేష్ ,ఓరిగంటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# మాయం చేసిన ఎరువుల బస్తాలను సీజ్ చేసిన వ్యవసాయ అధికారులు

**- సొసైటీ సేల్స్ మెన్ సస్పెండ్**

**- ఎరువుల షాప్ యజమాని పై కేసు నమోదు**







**తొలి అక్షరం/కేసముద్రం,జూలై6:** పిఏసిఎస్ దన్నసరి కేసముద్రం సేల్ పాయింట్ నుండి, 45 బస్తాల యూరియా అక్రమంగా పిఏసిఎస్ ధనసరి సేల్స్ ఇంచార్జ్ ఇనగల సుధీష్ వాంకుడోత్ భీకనా తండ్రి వాలియా గ్రామం సబ్ స్టేషన్ తండా కేసముద్రం మండలం ఆటో ద్వారా 45 బస్తాల యూరియా ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ సంబంధించి, మాదూరి దినేష్ ఎరువుల వ్యాపారి వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ద్వారా అక్రమంగా తరలించినట్టుగా, మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న మరియు అసిస్టెంట్ రిజిస్టర్, డి సి ఓ మహబూబాద్ జిల్లా ఎం ప్రవీణ్ కుమార్, విచారణలో తేలింది ఈరోజు పిఏసిఎస్ ధనసరి కేసముద్రం పాయింట్ మరియు వెంకటేశ్వర ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. 45 బ్యాగులను, 25 బ్యాగులను ముగ్గురు రైతులకు విక్రయించగా మిగిలిన 20 బస్తాల యూరియా వెంకటేశ్వర ఎరువుల దుకాణంలో నిలువ ఉంచగా, మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న కేసంద్రం ప్రాపర్ పంచనామా నిర్వహించి సీజు చేయడం జరిగింది , సీజ్ చేసిన 20 బస్తాల యూరియాను సమీపంలో ఉన్న ఋషి ఫెర్టిలైజర్ షాప్ యందు బాండ్ ఆఫ్ కస్టడీ నిర్వహించి భద్రపరచడం జరిగింది, అట్టి డీలర్ పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం, 6ఏ కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు తదుపరి శాఖఫలమైన చర్యల గురించి నివేదిక పంపనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా, ధనసరి సొసైటీ యందు అక్రమంగా యూరియాను తరలించిన సేల్స్ ఇన్చార్జి తినగల సుదీప్ ను పాలకవర్గం ఆదేశాల మేరకు శాశ్వతంగా తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న,అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.ప్రవీణ్, పిఏసిఎస్ సీఈఓ గోపాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

# జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పలకలు పంపిణీ

**- పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ ను అభినందించిన మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ అయూబ్ ఖాన్**




**తొలి అక్షరం/కేసముద్రం,జూలై6:**కేసముద్రం మండల కేంద్రంలోని చైతన్య నగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు రైటింగ్ బుక్స్ డ్రాయింగ్ బుక్స్ నోట్స్ పలకలు పెన్సిల్లు పెన్నులు డ్రాయింగ్ పెన్సిల్ శనివారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం బనిశెట్టి లోకేష్ అక్షరాల కుమార్తె ప్రతిష్టిత మొదటి జన్మ దినాన్ని విద్యార్థుల మధ్య జరుపుకోవాలని, నిష్కలంకమైన పిల్లల ఆశీర్వాదాలు పొందుకోవాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు అధ్యక్ష కార్యదర్శి బనిశెట్టి వెంకటేష్ తెలిపారు.మా సంపాదనలో కొంచెం నిరుపేదలకు సహాయం చేస్తామని, ఆ దేవుని కృపతో రాబోయే రోజులలో ప్రపంచ వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు సహకారిగా ఉంటామని దేవుని దయ ప్రజల దీవెనలు మాకు కావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎండి అయూబ్ఖాన్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా బనిశెట్టి వెంకటేష్ విజయ దంపతులు , నిరుపేదలకు యాచకులకు ,అనాథలకు, వికలాంగులకు, ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నారని, ప్రతి ఒక్కరి జన్మదినాలు పుట్టినరోజు లు పేదవారికి ఈ రీతిగా సహాయం చేయాలని యువత ముఖ్యంగా ఇలాంటి కార్యక్రమాలు ముందుండి చేయించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎం డి పి ఎల్ ఎఫ్ అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ, ప్రజలు వృధా ఖర్చు చేయకుండా తమకు తోచినంతలో నిరుపేదలను ఆదుకోవాలని ప్రేమ, దయ, కనికరం, కలిగి ప్రజలందరూ సుఖసంతోషాలతో దీవించాలని, సేవా కార్యక్రమాలు అవలంబించుకోవాలని దుర్వేశనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తాళ్లపల్లి రమేష్ మాజీ ఎంపిటిసి కొమ్ము స్వాతి రాహుల్ ,తుంపిల్లా వెంకన్నా, పాస్టర్ సుదాకర్, ఆశ వర్కర్ స్వర్ణ, ప్రేమ్ కుమార్, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన మల్లేష్ కుటుంబాన్ని ఆదుకోవాలి

**- తొర్రూర్ మండల జడ్పిటిసి,ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై6:**మహబూబబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మనుషులు చనిపోగా అందులో ప్రధానమైన వ్యక్తి ఆటో డ్రైవర్ బందు మల్లేష్.మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన మల్లేష్ దళిత కుటుంబానికి చెందిన నిరుపేద ఆటో కార్మికుడు,గ్రామంలో మంచి పేరున్న మర్యాదస్తుడిగా గుర్తింపు కలిగిన వ్యక్తి. అర్ధాంతరంగా ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించడం విచారకరం, ప్రభుత్వం స్పందించి ఈ ప్రమాదంలో మరణించిన అన్ని కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.ప్రత్యేకించి ఆటో కార్మికుడైన మల్లేష్ అతనిపైన ఆధారపడ్డ కుటుంబం ఇబ్బందుల పాలు కాకుండా 25 లక్షల రూపాయలు తక్షణమే ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబానికి ఆదుకోవాలని కోరుతున్నాం. అమరవీరుల స్థూపం దగ్గర నివాళులర్పించి మౌనం పాటించడం జరిగింది. ఆటో యూనియన్ నాయకులు కంచనపల్లి మల్లేష్, మంగళ పల్లి వెంకన్న, ప్రతాప్, చారి, యాకయ్య, వెంకన్న, దళిత నాయకులు రాయిశెట్టి ఉపెందర్ లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్ లతోపాటు ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

# బిజెపి-ఆర్ఎస్ఎస్‌లు ఎడ్యుకేషన్ మాఫియాను ప్రోత్సహించాయి : మల్లికార్జున ఖర్గే

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై06:** నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఈ విషయంపై ఒకవైపు విద్యార్థుల ఆందోళనలు, మరోవైపు ప్రతిపక్షాల విమర్శలతో మోడీ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో తాజాగా ప్రశ్నాపత్రాల్ని లీకేజ్ చేస్తూ.. విద్యార్థుల భవిష్యత్తుతో మోడీ ప్రభుత్వం చెలగాటమాడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే విమర్శించారు. మొత్తం విద్యావ్యవస్థను నియంత్రించడానికి బిజెపి-ఆర్ఎస్ఎస్‌లు 'ఎడ్యుకేషన్ మాఫియా'ను ప్రోత్సహించాయని ఖర్గే మోడీ సర్కార్‌పై మండిపడ్డారు. మళ్లీ నీట్-యుజి పరీక్షని నిర్వహించాలని ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.'నీట్ యుజి పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ విషయంపై మొదట మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు.. ఎలాంటి లీకేజీ జరగలేదని తెలిపింది. లక్షలాది మంది యువతకు పచ్చి అబద్ధం చెబుతున్నారు. ఈ అబద్ధాల వల్ల వారి భవిష్యత్తు నాశనం అవుతోంది. కొన్నిచోట్ల మాత్రమే అక్రమాలు, మోసాలు జరిగాయి అని విద్యాశాఖ పేర్కొంది. ఇది పూర్తిగా తప్పుదారి పట్టిస్తుంది. మొత్తం విద్యావస్థను తమ ఆధీనంలోకి తీసుకుని బిజెపి-ఆర్ఎస్ఎస్ విద్యా మాఫియాను ప్రోత్సహించాయి. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం మన విద్యావ్యవస్థను నాశనం చేసేందుకు పూనుకుంది.' అని ఖర్గే శనివారం ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొన్నారు.ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలు కావచ్చు, నీట్ పరీక్షా పత్రం లీకేజ్ కావచ్చు.. ఇలా ఏదైనా మోడీ ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేయడానికి పూనుకుంది. ఈ నేపథ్యంలో 1. నీట్-యుజి పరీక్షను మళ్లీ నిర్వహించాలి. ఈ పరీక్షను పారదర్శకంగా ఆన్‌లైన్‌లో నిర్వహించాలి. 2. అన్నీ పేపర్ లీక్ స్కామ్‌లను సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్రంగా విచారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# టాలీవుడ్ వైపు ఇలియానా ఎదురుచూపులు..

దేవదాస్ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ ఇలియానా.తెలుగుతో పాటుగా తమిళ సినిమాల్లో కూడా నటించిన ఈ గోవా బ్యూటీ అక్కడ కూడా అదరగొట్టేసింది.తెలుగులో కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే ఇలియానా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.బర్ఫీ సినిమాతో హిందీ పరిశ్రమలోకి అడుగు పెట్టింది. అయితే అక్కడ స్టార్ రేంజ్ అందుకోలేదు సరికదా సౌత్ సినిమా ఆఫర్లు కూడా మిస్ చేసుకుంది.తర్వాత మళ్లీ తెలుగు ఆఫర్ల కోసం ప్రయత్నించినా వర్క్ అవుట్ కాలేదు.ఆ తర్వాత అనేక ఇల్లీ బేబీ లైఫ్ అనేక మలుపులు తిరిగింది.మైఖెల్ డోలన్ తో కొన్నాళ్లు డేటింగ్ చేసిన ఇలియానా అతనితో ఒక బాబుని కూడా కనేసింది. తాజా విషయానికి వస్తే..ఇప్పుడు తనకు స్టార్ డం తెచ్చిన తెలుగు పరిశ్రమ మీదే అమ్మడు ఆశలు పెట్టుకుంది. తనకు అవకాశం ఇవ్వాలని గట్టిగా ట్రై చేస్తుంది ఇలియానా. మొన్నటిదాకా సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని అలరించిన అమ్మడు ఇప్పుడు అదే క్రేజ్ తో సినిమా ఛాన్సులు అందుకోవాలని చూస్తోంది.ఇక సినిమాల విషయానికి వస్తే..ఇలియానా చివరగా తెలుగులో అమర్ అక్బర్ ఆంటోని సినిమాలో నటించింది. ఏదైనా సినిమా ఛాన్స్ వస్తే మాత్రం నో లిమిట్స్ అనే రేంజ్ లో అందాల ప్రదర్శనకు సిద్ధం అవుతుందీ అమ్మడు. ఏం చేసైనా సరే తెలుగులో చాన్స్ కొట్టేయాలని చూస్తోంది. మారే ఏ డైరెక్టర్ ఆదుకుంటాడో చూడాలి.

# ప్రెగ్నెన్సీపై క్లారిటీ ఇచ్చిన సోనాక్షి



కొత్తగా పెళ్లయిన బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఇటీవలి కాలంలో వార్తల్లో నిలుస్తోంది, కానీ ఆమె రాబోయే ప్రాజెక్ట్ల గురించి కాదు. బదులుగా, ఆమె తన భర్త జహీర్ ఇక్బాల్తో కలిసి ఆసుపత్రిని సందర్శించిన తర్వాత ఆమె వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించింది, అభిమానులు , మీడియాలో సోనాక్షి ప్రెగ్నెన్సీపై పుకార్లను రేకెత్తించింది.అయితే, ఈ పుకార్లపై సోనాక్షి ఓ షోలో స్పందించడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది ఆమె తెలివి, ఆకర్షణను మరోసారి రుజువు చేసింది.ఇటీవలి ఇంటర్వ్యూలో, సోనాక్షి ప్రెగ్నెన్సీ ఊహాగానాలకు తలొగ్గి, "అబ్ హమ్ హాస్పిటల్ నహీ జా సక్తే, క్యుంకీ జైసీ హాయ్ ఆప్ నిక్లో, లోగో కో లగ్తా హై కి ఆప్ ప్రెగ్నెన్సీ హెూ" అని చెప్పింది. (ఒక్క మార్పు ఏమిటంటే, నేను ఇప్పుడు ఆసుపత్రికి వెళ్లలేను ఎందుకంటే నేను బయటకు అడుగుపెట్టగానే, ప్రజలు నేను గర్భవతి అని అనుకుంటారు). ఆమె చమత్కారమైన వ్యాఖ్య పుకార్లను మూసివేయడమే కాకుండా సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితంలో తరచుగా ఎదుర్కొనే మీడియా పరిశీలనను కూడా హైలైట్ చేసింది.సోనాక్షి , జహీర్ ఆసుపత్రికి వెళ్ళడం వాస్తవానికి జ్వరంతో అడ్మిట్ అయిన ఆమె తండ్రి, ప్రముఖ నటుడు శత్రుఘ్న సిన్హాను పరామర్శించడానికి. సోనాక్షి సోదరుడు, లవ్ సిన్హా, ఎటువంటి శస్త్రచికిత్సా ప్రక్రియ ప్రమేయం లేదని, వారి తండ్రి బాగానే ఉన్నారని స్పష్టం చేశారు. ఈ క్లారిటీతో సోనాక్షి గర్భం గురించిన ఊహాగానాలకు స్వస్తి పలికింది, కొన్నిసార్లు మీడియా అన్ని వాస్తవాలు లేకుండానే నిర్ధారణలకు వెళ్లవచ్చని రుజువు చేసింది.పుకార్లు ఉన్నప్పటికీ, సోనాక్షి తన దాంపత్య జీవితాన్ని ఆస్వాదిస్తున్నట్లు , అంతేకాకుండా.. తన పనిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపింది. రితీష్ దేశ్ముఖ్ , సాకిబ్ సలీమ్లతో కలిసి నటించే తన రాబోయే చిత్రం కాకుడను ఆమె ఇటీవలే ప్రచారం చేసింది. తన టైమింగ్ , మీడియా పరిశీలనను దయతో నిర్వహించగల ఆమె సామర్థ్యంతో, సోనాక్షి బాలీవుడ్లో అత్యంత ప్రియమైన నటీమణులలో ఎందుకు ఒకరని మరోసారి రుజువు చేసింది. ఆమె తన జీవితంలోని ఈ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినప్పుడు, అభిమానులు ఆమె తదుపరి కదలిక కోసం స్క్రీన్పై , వెలుపల ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సోకుల గాలమేస్తున్న రకుల్.. వైరల్ అవుతున్న ఫోటోలు..!




స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ గురించి తెలుగు సినీ ప్రియులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'కెరటం' సినిమాతో టాలీవుడ్ పరిచయమైన రకుల్..ఆ తర్వాత వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో తన అందం, అభినయంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. దాదాపు అందరు స్టార్ హీరోల సరసన సినిమాలు నటించి అలరించింది ఈ ముద్దుగుమ్మ. చాలా హిట్ సినిమాలను తన ఖాతాలో వేసుకుంది. రకుల్ తెలుగులోనే కాకుండా కన్నడ , హిందీ తమిళంలో కూడా నటించి మంచి విజయాలు అందుకుంది.రకుల్ ప్రీత్ చివరిగా తెలుగులో కొండపోలం సినిమా తర్వాత మరో సినిమాలో నటించలేదు. ఈ బ్యూటీ ఇటీవల హిందీ యువ నిర్మాత, నటుడు జాకీ భగ్నానీని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత కూడా గ్లామర్ షో చేయడానికి రకుల్ వెనకాడడం లేదు. బాలీవుడ్ బ్యూటీలను మించిన అందం, సాలిడ్ ఫిజిక్ అమ్మడి సొంతం. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు గ్లామరస్ పిక్స్, వీడియోస్ షేర్ చేస్తూ కుర్రకారుని కవ్విస్తుంటుంది.రీసెంట్గా రకుల్ కొన్ని అందాల బాణాలు వదిలింది.. ట్రెడిషనల్ వేర్ అయినా.. ట్రెండీ ప్యాషన్ అయినా.. గ్లామరస్గా కనిపిస్తూ.. కైపెక్కించే కళ్లతో.. మత్తెక్కించే చూపులతో మగజాతి మతులు పోగొట్టే ఈ సొగసరి ఎద అందాలు ఒలకబోస్తున్న లేటెస్ట్ ఫొటోస్ పోస్ట్ చేయగా బాగా వైరల్ అవుతున్నాయి. మీరు కూడా ఓ లుక్కేయండి :


# సమంతకు క్షమాపణలు.. కానీ ఆమె చెప్పిన వ్యక్తి డాక్టర్ కాదు.. అసలు విషయం చెప్పిన డాక్టర్..



గత కొంతకాలంగా తన ఇన్ స్టా వేదికగా ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు.. డాక్టర్ల సూచనలు అభిమానులతో పంచుకుంటుంది హీరోయిన్ సమంత. కానీ ఇటీవలే ఆమె చేసిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపింది.దీంత సమంత ఇచ్చిన హెల్త్ టిప్ పై డాక్టర్స్ మండిపడుతున్నారు. ఆమె చెప్పినట్లు చేస్తే మనుషుల ప్రాణాలు పోతాయని.. ప్రజలకు ఇలాంటి సలహాలు ఇస్తున్న ఆమెను జైల్లో పెట్టాలంటూ డాక్టర్ లివర్ డాక్ విమర్శించిన సంగతి తెలిసిందే. దీంతో అతడి మాటలకు గట్టిగానే కౌంటరిచ్చింది సామ్. తనను విమర్శించడానికి ముందు తాను ట్యాగ్ చేసిన వైద్యుడితో చర్చ జరిపి ఉండాల్సిందని.. తాను డబ్బుల కోసం కాకుండా, తను అనుసరించిన విధానాలను.. డాక్టర్స్ చెప్పిన సలహాలను మాత్రం నెటిజన్లతో పంచుకుంటున్నానని తెలిపింది. సమంత, లివర్ డాక్ మధ్య నెట్టింట మాటల యుద్ధం జరిగింది. దీంతో సమంతకు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలిపారు. డాక్టర్ లివర్ డాక్ తీరును తప్పుపట్టారు. దీంతో సమంతను విమర్శించినందుకు డాక్టర్ లివర్ డాక్ ఆమెకు క్షమాపణలు తెలిపారు. ఈ మేరకు తన ట్విట్టర్ వేదికగా సుధీర్ఘ పోస్ట్ చేశారు.'సమంత ఆరోగ్య పరిస్థితిని నేను అర్థం చేసుకున్నాను. ఆమె త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. కానీ ఆమె చెప్పిన హెల్త్ టిప్ మాత్రం సరైనది కాదు. ఆ విషయాన్ని ఖండించిన తీరుకు ఆమె బాధపడ్డారు. ఇందుకు నేను క్షమాపణలు చెబుతున్నాను. ఇది అనుకోకుండా జరిగింది. ఆమెను విమర్శించడం నా ఉద్దేశం కాదు. కానీ ఆమెకు చికిత్స చేస్తున్న డాక్టర్ ది తప్పు. తన సొంత లాభం కోసం సమంత వంటి సెలబ్రెటీల ద్వారా హానికరమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారు. అది మాత్రమే నేను ఖండిస్తున్నాను.సమంతకు హైడ్రోజన్ పెరాక్సైడ్ తీసుకోవాలని సలహా ఇచ్చిన వ్యక్తి అసలు డాక్టర్ కాదు. అతడు ఒక ప్రకృతి వైద్యుడు. ప్రకృతి వైద్యులు ఎప్పుడూ సమాజానికి, రోగులకు , ప్రజారోగ్యానికి ప్రమాదకరమైన సలహాలు ఇస్తుంటారు. అతడిని అమెరికన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చాలాసార్లు హెచ్చరించింది. అతను ఒక మోసగాడు' అంటూ సుధీర్ఘ నోట్ షేర్ చేశాడు డాక్టర్ లివర్ డాక్. ప్రస్తుతం అతడు చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతుంది.

## త్వరలో విడుదల కానున్న 'విశ్వంభర' టీజర్

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి బింబిసార ఫేమ్ దర్శకుడు వస్సిష్ట మల్లిడితో కలిసి ఒక ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి 'విశ్వంభర' అనే టైటిల్ను మూవీ మేకర్స్ లాక్ చేసారు.ఈ ఫాంటసీ డ్రామా జనవరి 10, 2025న విడుదల కానుంది. ఈ సినిమాలో త్రిష కథానా యికగా నటిస్తుంది. తాజాగా ఇప్పుడు, ఈ చిత్రానికి సంబం ధించిన చిన్న టీజర్ను త్వరలో రివీల్ చేయనున్నట్లు ఫిలిం సర్కిల్ లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రంలో సురభి, రమ్య పసుపులేటి, ఈషా చావ్లా, ఆషిక రంగనాథ్, కునాల్ కపూర్ మరియు అశ్రిత వేముగంటి నందూరి కీలక పాత్రలలో కనిపించనున్నారు. రచయిత-నటుడు నుండి దర్శకుడిగా మారిన హర్ష వర్ధన్ ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ %ఖఎ% క్రియేషన్స్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ని నిర్మిస్తుంది. ఈ సినిమాకి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ %వీవీ% కీరవాణి సౌండ్ట్రాక్ను స్కోర్ చేస్తున్నారు.



# ఆ కల్ట్ క్లాసిక్ చిత్రమే కల్కికి స్ఫూర్తినిచ్చింది



"కల్కి 2898 ఏడీ'ని సూపర్ హిట్ చేసినందుకు మా టీమ్, వైజయంతీ మూవీస్ తరఫున ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఈ విజయం మొత్తం ఇండస్ట్రీదిగా భావిస్తున్నాను.ఎన్నో ప్రొడక్షన్స్, యాక్టర్స్, రైటర్స్, అప్ కమింగ్ డైరెక్టర్స్కి ఒక డోర్ ఓపెన్ అయ్యింది. ఇలాంటి సైన్స్ ఫిక్షన్ కథలు రాసుకునే వారికి 'కల్కి' రిఫరెన్స్ పాయింట్లా ఉంటుంది" అని డైరెక్టర్ నాగ్ అశ్విన్ అన్నారు. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. అమితాబ్ బచ్చన్, కమల్హాసన్, దీపికా పదుకోన్, దిశా పటానీ కీలక పాత్రల్లో నటించారు. వైజయంతీ మూవీస్పై సి. అశ్వినీదత్ నిర్మించిన ఈ చిత్రం జూన్ 27న విడుదలైంది. ఈ సందర్భంగా హైదరాబాద్లో ఈ సినిమా కోసం రూపొందించిన సెట్స్లో శుక్రవారం డైరెక్టర్ నాగ్ అశ్విన్ విలేకరులతో పంచుకున్న విశేషాలు. తెలుగు సినిమా అనగానే చాలామందికి 'మాయా బజార్' గుర్తొస్తుంది. అది ఓ రకంగా మహాభారతం ఆధారంగా రూపొందిందే. 'మాయా బజార్' మూవీ స్ఫూర్తితోనే 'కల్కి 2898 ఏడీ' తీశాను. ఈ కథను ముందుగా చిరంజీవిగారికి చెప్పాననడంలో నిజం లేదు. ప్రభాస్గారు కథని నమ్మి చాలా సపోర్ట్ చేశారు. ముందు ఒకే భాగంగా తీయాలనుకున్నాం. కొన్ని షెడ్యూల్స్ తర్వాత ఇంత పెద్ద కథని ఒక భాగంలో చెప్పడం సవాల్గా అనిపించింది. అందుకే రెండు భాగాలుగా చూపించాలనుకున్నాను.'కల్కి 2898 ఏడీ'లో ప్రభాస్ చేసిన భైరవ పాత్ర సీరియస్గా కాకుండా సరదాగా ఉండాలనే ఉద్దేశంతోనే అలా క్రియేట్ చేశాను. మొదటి భాగంలో ప్రభాస్ పాత్ర నిడివి తక్కువగా ఉందంటున్నారు. రెండో భాగంలో ఆయన పాత్ర నిడివి ఎక్కువగా ఉంటుంది. ఈ మూవీలో ప్రభాస్, అమితాబ్, కమల్, దీపిక వంటి స్టార్స్ని వ్యాపార కోణంలో ఆలోచించి తీసుకోలేదు. ఆయా పాత్రలకు వారు న్యాయం చేయగలరనే ఉద్దేశంతోనే తీసుకున్నా. ఒకవేళ కథలో బలం లేకపోతే ఆ నటుల ఎంపిక మాకు నెగెటివ్ అయ్యేది. కానీ వారి క్యారెక్టర్స్కి అనూహ్య స్పందన వస్తోంది. కమల్ సార్ చేసిన యాస్కిన్ పాత్రను పార్ట్ 2లోనే ఎక్కువ రివీల్ చేస్తాం. వైజయంతీ మూవీస్ 50 ఏళ్ల జర్నీలోనే కాదు... తెలుగు సినిమా హిస్టరీలో ఉన్న అత్యధిక భారీ బడ్జెట్ చిత్రాల్లో 'కల్కి 2898 ఏడీ' ఒకటి. ఈ సినిమా గొప్ప విజయం సాధించి మా పెట్టుబడి పూర్తిగా రావడంతో చాలా హ్యాపీగా ఉంది. రామ్గోపాల్ వర్మ, రాజమౌళిగార్లు ఈ మూవీలో కనిపించడం ప్రేక్షకులకు సర్ప్రైజ్. విజయ్ దేవరకొండ, మాళవికా నాయర్లతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' తీశాను. నా ఫస్ట్ మూవీ నటులు కాబట్టి వారు ప్రత్యేకం. నాకు లక్కీ ఛార్మ్. అందుకే వాళ్లని నా ప్రతి చిత్రంలో తీసుకుంటాను. నానీ, నవీన్ శెట్టిలను రెండో భాగంలో ఎక్కడ వీలుంటే అక్కడ పెట్టేస్తా (నవ్వుతూ). 'కల్కి...'లో కృష్ణుడి పాత్రలో మహేశ్బాబు నటించి ఉంటే బాగుంటుందని సోషల్ మీడియాలో ట్రెండ్ నడుస్తోంది.

## 'బహిష్కరణ'లో తన పాత్ర గురించి వెల్లడించిన అంజలి

తెలుగు నటి అంజలి చివరిసారిగా నటించిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయం పాలైంది. తాజాగా ఇప్పుడు, ఆమె బహిష్కరణ అనే వెబ్ సిరీస్తో ప్రేక్షకులని అలరించటానికి సిద్ధంగా ఉంది.ఈ సిరీస్ జీ5లో ప్రసారం కానుంది. ప్రముఖ నటి పుష్ప అనే వేశ్య పాత్రలో కనిపించనుంది. ఈ సిరీస్ గురించి అంజలి మాట్లాడుతూ, బహిష్కరణలో పుష్ప పాత్ర పోషించడం నమ్మశక్యం కాని అనుభూతిని కలిగించిందని చెప్పారు. బహిష్కరణ చిత్రానికి ముఖేష్ ప్రజాపతి దర్శకత్వం వహించారు మరియు పిక్సెల్ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ప్రశాంతి మలిశెట్టి నిర్మించారు. ఈ సిరీస్ లో రవీంద్ర విజయ్, అనన్య నాగళ్ల, శ్రీతేజ్, షణ్ముఖ్, మహబూబ్ బాషా, మరియు చైతన్య సాగిరాజు ప్రధాన పాత్రలు పోషించారు.

